## కూరగాయల ధరలు

కేపీహెచ్‌బీ కాలనీ, ఏప్రిల్ 9 : కూకట్‌పల్లి (కేపీహెచ్‌బీ కాలనీ) రైతుబజార్‌లో బుధవారం కూరగాయల ధరలు ( కేజీ – రూపాయలు) కింది విధంగా ఉన్నాయి. టమాట 13, వంకాయ 18, బెండ 35, పచ్చిమిర్చి 40, బజ్జి మిర్చి 35, కాకర 35, బీర 38, క్యాబేజీ 10, ఫ్రెంచ్ బీన్స్ 55, క్యారెట్ 23, కాలీఫ్లవర్ 18, దొండ 28, చిక్కుడు 55, గోరుచిక్కుడు 35, బీట్‌రూట్ 15, క్యాప్సికం 35, ఆలుగడ్డ 24, కీరా 16, దోస 18, సొర 15, పొట్లకాయ (1) 18, కందగడ్డ 80, ఉల్లిపొరక 28, ఉల్లిగడ్డ 22, మామిడికాయ(1) 15 నుంచి 20, అరటికాయ(1) 8 నుంచి 9, చామగడ్డ 35, ముల్లంగి (1) 4 నుంచి 5, మొరంగడ్డ 30, గుమ్మడి 30, నిమ్మకాయలు (12) 60 నుంచి 70, మునగకాయ(1) 5 నుంచి 6, పొప్పడికాయ 40, పుట్టగొడుగులు 40, ఎండుమిర్చి 160, అల్లం 80, వెల్లుల్లి 140, చింతపండు 160, కరివేపాకు 70గా ఉన్నాయి. ధరలు నేటి ఉదయం 9 : 30 గంటల వరకు రైతుబజార్‌లో అమలులో ఉంటాయని ఎస్టేట్ ఆఫీసర్ సుధాకర్ తెలిపారు.

## పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

జవహర్‌నగర్ : పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని, పిల్లల్లో పోషకాహార లోపాల్ని గుర్తించి బలవర్ధకమైన ఆహారాన్ని అందించాలని అల్వాల్ ప్రాజెక్ట్ సీడీపీవో స్వాతి పిలుపునిచ్చారు. జవహర్‌నగర్ కార్పొరేషన్ అంబేద్కర్‌నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో టీచర్ జయ ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడా కార్యక్రమంలో భాగంగా బుధవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీడీపీవో స్వాతి, సూపర్ వైజర్ ధనలక్ష్మి హాజరయ్యారు. కార్యక్రమంలో హెల్పర్ నాగమణి, బాలింతలు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.


### బహిరంగ ప్రకటన

సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, శ్రీ ఎ.వెంకట్‌రెడ్డి, తండ్రి: ఎ.బాల్‌రెడ్డి, నివాసం: వాల్‌నట్ బ్లాక్–10612, ఇందు ఫార్చ్యూన్ ఫీల్డ్స్ గార్డెనియా, 13వ ఫేజ్, కెపిహెచ్‌బి కాలనీ, హై–టెక్ సిటీ రైల్వేస్టేషన్ సమీపాన, కూకట్‌పల్లి, తెలంగాణ వారు ఫేజ్ XIII KPHB బాలానగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం వద్ద గల, ఇందు ఫార్చ్యూన్ ఫీల్డ్ సర్వే నెం. 1009లో రెండు కార్ పార్కింగ్ నెం. లు 73 మరియు 73ఎ తో సహా 72.22 చ.గజాలతో పాటు (కామన్ ఏరియాలు మరియు బాల్కనీ కలిపి) సూపర్ బిల్టప్ ఏరియా 1865.36 చ.అ. విస్తీర్ణం, వాల్‌నట్ బ్లాక్ 6వ అంతస్తులో నెం. 10612 కలిగిన సగం పూర్తయిన ఫ్లాట్ యావత్తుకు యజమాని మరియు స్వాధీనదారు అయి ఉన్నారు.

31–07–2010 తేదీనాటి, ఎస్ఆర్ఓ/కూకట్‌పల్లి సమక్షంలో రిజిస్టర్ అయిన డాక్యుమెంట్ నెం. 3824/2010 కలిగిన ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ రెక్టిఫికేషన్ డీడ్ పోయినదని మరియు ఎంత వెతికిననూ దొరకలేదని తెలియజేయడమైనది.

ఎవరికైనా పై ఆస్తిపై ఏదేని హక్కు, టైటిల్ లేదా ప్రయోజనం కలిగి ఉన్నచో, వారు సదరు ప్రచురణ తేదీ నుండి 7 (ఏడు) రోజులలోగా వ్రాతపూర్వకంగా అన్ని సంబంధిత డాక్యుమెంట్లు మరియు అభ్యంతరాలతో దిగువ సంతకందారును సంప్రదించవచ్చును. ఎలాంటి అభ్యంతరాలు అందనిచో, ఎటువంటి క్లెయిమ్‌లు లేవని భావించబడును మరియు ఆ తరువాత అందిన ఏవేని క్లెయిమ్‌లు పరిగణించబడవు.

**సం/– దేవాకర్.పి, అడ్వకేట్**
ప్లాట్ నెం. 180/పి, త్రిమూర్తి కాలనీ, రోడ్ నెం. 4,
మహేంద్ర హిల్స్, సికింద్రాబాద్–500 026,
ఆఫీస్: 040–35771731, రెసిడెన్స్: 040–35507685,
**మొబైల్ నెం. 9849025380.**



**IN THE COURT OF THE HON'BLE ADDL. SENIOR CIVIL JUDGE MEDCHAL - MALKAJGIRI DISTRICT AT MEDCHAL**
**O.S. No 38 OF 2025**

**Between:**
Smt. Pandiri Anantha Lakshmi & Two Others ...Plaintiffs
And
1. The Dy. Commissioner, GHMC, Quthbullapur Circle
2. All Concerned ...Defendants

To,
**All Concerned**

**NOTICE**

Please take Notice that the above named Plaintiffs filed the above O.S. No.38/2025 seeking Declaration of Legal Heirs of Deceased Pandiri Satyanarayana Reddy and also to succeed the estate of the Deceased in respect of Suit Schedule A Property i.e., (1) Residential H. No. 419, in Sy.No. 348, situated at Quthbullapur Village & Mandal, Medchal - Malkajigiri District, (2) Suit Schedule B Property i.e., Flat No. 203, 1st Floor with a Built Up Area of 575 Sq. fts (including Common Area) along with Undivided Share of 18.5 Sq. yards in Sy. No. 147 (Part) of Raghavendra Towers, situated at Quthbullapur Village & Mandal, Medchal-Malkajigiri District. The same is posted on 06-03-2025.
If any Person/s have any Claim, Right, Interest / Objections if any over the said Property they may be present either themselves or their duly authorized Counsel to represent the matter on their behalf on 22-04-25 at 10.30 AM before the Hon'ble Court along with all relevant Original Documents. Otherwise the matter will be decided in your absence as per the material available on record. Hence this Notice.

**//BY ORDER OF THE COURT//**
**Sd/- K. Amarender Reddy**
**K. Agnihothra Reddy, Advocates**
G-1, PMR Complex,
Gandimysamma X Roads,
Gandimysamma Dundigal Mandal
Medchal District. Cell: 9849474424
Counsel for Petitioners
Place: Medchal
Date:08-04-2025



**PUBLIC NOTICE**


The General Public is hereby informed that my Clients i.e. Shaik Afroz and Mohammed Ashfaq Ahmed intend to purchase the below mentioned schedule of property from its title holder, Smt. PitlaDurgamma, W/o. P. Manaya who has acquired vide registered Sale Deed bearing Document No. 2598/1996 of SRO Kukatpally, Dated: 13/06/1996 from her vendor Mir Muzaffer Hussain. The said Smt. Pitla Durgamma is the absolute owner and possessor of the below mentioned schedule of property as held by the Hon'ble Senior Civil Judge Court, Medchal-Malkajgiri District, At Kukatpally in O.S. No. 72 of 2023 vide Judgement dated 04/04/2024.
Therefore any person(s) having any objection, claim, interest, or dispute regarding the Schedule Property or part thereof or for the above intended sale transaction, are hereby requested to make the same known in writing to the undersigned with the supporting documents within SEVEN (7) days from the date of this publication, failing which, the claims of any such person(s) will be deemed to have been waived off, relinquished and abandoned.

**SCHEDULE OF PROPERTY**

All that land bearing House No. 8-8-45/5 admeasuring 222 sq. yards, on Plot No. 103 in Survey No. 24 situated at Dilkushnagar, Old Bowenpally, Balanagar, Medchal-Malkajgiri District, Telangana State, the then House No. 1-2/92/103 admeasuring 222 sq.yards on Plot No. 103 in Survey No. 24 at Old Bowenpally, Ranga Reddy District, Telangana State and bounded as follows: **NORTH:** Neighbour's House Plot No. 98. **SOUTH:** 25' Wide Road **EAST:** 25' Wide Road **WEST:** Neighbour's House Plot No. 102

Sd/- **ParikshithKutur,** Advocate
Pramana Law Chambers, H. No. 8-2-601/P/27, Panchavati Colony, Road No.10, Banjara Hills, Hyderabad, Telangana- 500034
Cell: 90324 22274


# సమస్యలు పరిష్కరించాలని వినతులు



ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు వినతిపత్రం అందజేస్తున్న వివేకానంద నగర్ వాసులు



జలమండలి ఎండీ అశోక్‌రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న కార్పొరేటర్ శిరీష బాబురావు

అల్లాపూర్, ఏప్రిల్ 9 : శ్రీవివేకానంద నగర్ కాలనీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు బుధవారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు వినతిపత్రం అందజేశారు. సీసీ రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పైపులైన్, తాగునీరు, స్ట్రీట్ లైట్లు సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేను కోరినట్లు సంఘం అధ్యక్షుడు బొల్లు శ్రీనివాసరావు తెలిపారు. కార్యక్రమంలో రోణంకి జగన్నాథం, తుంగం శ్రీనివాస్, చెవ్వూరి మధుసూదనాచారి, గుత్తికొండ రామకృష్ణ, సత్యనారాయణ పాల్గొన్నారు.

### సర్వే చేయించారు.. డబ్బులు ఇవ్వడం లేదు



సర్వే డబ్బులు ఇప్పించాలని చందానగర్ డీసీ మోహన్ రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

మియాపూర్ : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కులగణన సర్వే చేయించుకుని కష్టపడి పనిచేసిన సిబ్బందికి డబ్బులు ఇవ్వడం లేదని సీఐటీయూ శేరిలింగంపల్లి కార్యదర్శి కొంగరి కృష్ణ అన్నారు. సర్వే పూర్తయి ఐదు నెలలు ముగిసిన డబ్బులు చెల్లించకపోవడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. తక్షణమే సర్వేలో పాల్గొన్న అంగన్‌వాడీ టీచర్లకు డబ్బులు మంజూరు చేయాలని చందానగర్ సర్కిల్ ఉపకమిషనర్ మోహన్‌రెడ్డిని కోరారు. బుధవారం అంగన్‌వాడీ టీచర్లతో కలిసి డీసీకి వినతి పత్రం సమర్పించారు. అధికారులు చొరవ తీసుకొని సర్వే డబ్బులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కృష్ణ కోరారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలి

కేపీహెచ్‌బీ కాలనీ, ఏప్రిల్ 9: బాలాజీ నగర్ డివిజన్ లోని అంబేద్కర్ నగర్ కాలనీలో డ్రైనేజీ సమస్యను పరిష్కరించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ పగడాల శిరీష కోరారు. ఈ మేరకు బుధవారం జలమండలి ఎండి అశోక్ రెడ్డిని కలిసిన కార్పొరేటర్ శిరీష వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... అంబేద్కర్ నగర్ కాలనీ, ముల్లకత్వ చెరువు పక్కన... నూతనంగా కూకట్పల్లి కోర్టు ప్రాంగణాన్ని నిర్మించడం జరిగిందన్నారు. ఈ కోర్టును నిర్మించడంతో అంబేద్కర్ నగర్ కాలనీ కి చెందిన డ్రైనేజీ అవుట్ లైన్ వ్యవస్థ పూర్తిగా దెబ్బతిందన్నారు. దీంతో డ్రైనేజీ నీరు కాలనీ నుంచి బయటికి వెళ్లకుండా ఆగిపోతుందని తద్వారా కాలనీ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ సమస్యను పరిష్కరించాలంటే కోర్టు ప్రాంగణం గుండా కొత్తగా డ్రైనేజ్‌అవుట్ లైన్ పైప్ లైన్ ను వేయాలన్నారు. ఈ సమస్యను త్వరగా పరిష్కరించాలని... లేదంటే రానున్న వర్షాకాలంలో అంబేద్కర్ నగర్ కాలనీ ముంపుకు గురవుతుందని తెలిపారు. సాధ్యమైనంత త్వరగా పనులు ప్రారంభించి, సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని కోరారు. దీనికి జలమండలి ఎండి సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే సమస్యను పరిష్కరిస్తారని హామీ ఇచ్చినట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బాబురావు ఉన్నారు.

## అందుబాటులో ఉంటూ..సమస్యలు పరిష్కరిస్తా



ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును కలిసిన వివిధ కాలనీలు, సంక్షేమ సంఘాల సభ్యులు

దుండిగల్ : ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్‌లోని కార్యాలయంలో తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీలు, సంక్షేమ సంఘాల సభ్యులు ఎమ్మెల్సీ రాజును బుధవారం ఆయన కార్యాలయంలో కలిశారు. పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. సానుకూలంగా స్పందించిన రాజు అధికారులతో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అదేవిధంగా పలు ప్రాంతాల్లో జరగబోయే శుభకార్యక్రమాల వేడుకల్లో పాల్గొనాలని పలువురు ఆహ్వాన పత్రికలను అందజేశారు.

## పెంచిన వంటగ్యాస్ ధరను వెంటనే తగ్గించాలి




షాపూర్ ప్రధానరోడ్డుపై రాస్తారోకో చేస్తున్న సీపీఎం నాయకులు

జీడిమెట్ల, ఏప్రిల్ 9 : కేంద్రం పెంచిన వంటగ్యాస్ ధరను వెంటనే తగ్గించాలని సీపీఎం మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్, మండల కమిటీ సభ్యులు, కామ్రేడ్ బి. సత్యం కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం షాపూర్‌నగర్ రైతుబజార్ నుంచి శుభం హోటల్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించి షాపూర్ ప్రధాన రోడ్డు పై రాస్తారోకో చేశారు. నాయకులు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ ధర రూ: 50కి పెంచడం మూలంగా గ్యాస్ ధర రూ:876 నుంచి రూ: 905 పెరగడంతో పేద, మధ్యతరగతి ప్రజలపై భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. 11 ఏండ్లలో పెట్రోల్, డీజిల్ ధరలతో పాటు గ్యాస్ ధరను ఇష్టానుసారం పెంచడంతో ప్రజలపై మోయలేని భారం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. నిత్యవసర వస్తువులు ధరలు పెరిగి ఇబ్బందులు పడుతున్న ప్రజలపై మూలిగే నక్కపై తాటిపండు పడ్డచందంగా ఉందన్నారు. అంతర్జాతీయ వ్యాప్తంగా ఆయిల్ ధరలు తగ్గుముఖం పట్టినప్పటికీ దానికి అనుగుణంగా పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించాల్సిన మోడీ ప్రభుత్వం ఆయిల్ కంపెనీల లాభాల కోసం ప్రజలపై భారాలు మోపుతున్నారని ఆరోపించారు. పెంచిన గ్యాస్ ధరలను తగ్గించేంతవరకు సీపీఎం ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు ఈ.దేవదానం, డి.కరుణాకర్, రావుల స్వాతి , షేక్ కలీల్, జి వెంకన్న, బాషా, దుర్గనాయక్, యాదవరెడ్డి, నర్సింహులు, గోపి, సాదులు , పాల్గొన్నారు.

# బిల్డ్ నౌ అప్లికేషన్‌లో ప్లాన్ తప్పనిసరి చేయాలి



డీటీసీపీ జాయింట్ డైరెక్టర్ రాహుల్‌కు వినతిపత్రం ఇస్తున్న ప్రైవేటు సర్వేయర్ల బృందం

శేరిలింగంపల్లి : ' బిల్డ్ నౌ ' అప్లికేషన్ లో భవనాల ప్లాన్ తప్పనిసరి కాకపోవడంతో జిల్లాలోని సర్వేయర్లు రోడ్డున పడే పరిస్థితి నెలకొన్నదని ప్రైవేట్ సర్వేయర్లు ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన టీఎస్ బీపాస్ స్థానంలో బిల్డ్ నౌ అప్లికేషన్‌పై గచ్చిబౌలిలోని ఎస్కీలో ఎల్టీపీ ( లైసెన్డ్స్ టెక్నికల్ పర్సన్) కు రెండు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సమావేశాల్లో బిల్డ్ నౌ అప్లికేషన్‌లో భాగంగా భవనాల అనుమతిలో బిల్డింగ్ ప్లాన్ తప్పనిసరి కాదని ఉండటం సరికాదని సర్వేయర్లు నిరసన వ్యక్తం చేశారు.

శిక్షణ కోసం సర్వేయర్లు జిల్లాల్లో ఎల్టీటీపీలు లైసెన్స్ తీసుకొని భవనాల అనుమతుల దరఖాస్తులను అప్లోడ్ చేస్తున్నారు. ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చే బిల్డ్ నౌ అప్లికేషన్లో 600 చ. గజాల విస్తీర్ణంలో భవనం నిర్మిస్తే ప్లాన్ తప్పనిసరి కాదని ఉండటంతో సర్వేయర్ల ఉనికి ప్రమాదంలో పడే అవకాశం ఉందన్నారు. మాస్టర్ ప్లాన్ ల్యాండ్ యూస్, రోడ్లపై అవగాహన ఉండదన్నారు. బిల్డ్ నౌలో ప్లాన్ ఆప్షన్ లేకపోవడంతో బిల్డప్ ఏరియా, సెట్ బ్యాక్స్, రోడ్ ఎఫెక్ట్ వివరాలు ఉండే అవకాశం. ఉండదన్నారు. నాలా, ఎఫ్టీఎల్, బఫర్ జోన్ ఎంత దూరం ఉండాలో దరఖాస్తుదారులు అవగాహన ఉండదన్నారు.

ప్లాన్ ఉంటే బ్యాంక్ లోన్లు వచ్చే అవకాశం ఉందని, సంతకాల సేకరణ అనంతరం 600 చ.గజాల లోపు ప్లాట్లకు టీఎస్ బీపాస్ మాదిరిగానే ప్లాన్ ఆప్షన్ ఉండేలా చర్యలు తీసుకోవాలని డీటీసీపీ జాయింట్ డైరెక్టర్ రాహుల్‌కు వినతి పత్రం అందజేశారు. సమస్యలను పరిష్కరించి న్యాయం చేయాలని సర్వేయర్ల బృందం కోరారు.

## పూడికతీత పనులు వేగవంతం చేయాలి

కేపీహెచ్‌బీ కాలనీ : వర్షాకాలంలోపు కాలువల్లో పూడికతీత పనులను పూర్తి చేయాలని కార్పొరేటర్ శిరీషబాబురావు అన్నారు. బుధవారం వర్షపు నీటి కాలువల పూడికతీత పనులను ఆమె పరిశీలించారు. శ్రీహరి నగర్, హబీబ్ నగర్, శక్తి నగర్‌లో రూ.1.20 కోట్ల చేపట్టనున్న సీసీ రోడ్లు, వర్షం నీటి కాలువ అభివృద్ధి పనులను కార్పొరేటర్ ప్రారంభించారు. ప్రగతి నగర్ శక్తి నగర్, హబీబ్ నగర్ ప్రాంతాలలో ప్రతి ఏటా వరద నీటి ముంపు సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎమ్మెల్యే కృష్ణారావు సహకారంతో త్వరలోనే ఈ ప్రాంతాల్లో ముంపు సమస్యలు తీరుతాయన్నారు. చేపట్టిన పనులను త్వరగా పూర్తిచేయాలని అధికారులకు కాంట్రాక్టర్‌కు సూచించారు. కార్యక్రమంలో ఇంజినీరింగ్ ఏఈ శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షుడు ప్రభాకర్ గౌడ్, స్థానిక నాయకులు జయరాజ్, అశోక్, యాదుల్, ఖదీర్, రషీద్, నాయుడు, భాస్కరరావు, బందప్ప, ఎల్లేశ్, అనిత పాల్గొన్నారు.



కాలువల పూడికతీత పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ శిరీషబాబురావు

## ముంపు సమస్యలకు శాశ్వత పరిష్కారం



వీడియా కాలనీలో స్థానికులు, అధికారులతో పర్యటిస్తున్న కార్పొరేటర్ శ్రీకాంత్

మియాపూర్ : ముంపు సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా వరద కాలువ నిర్మాణం చేపడుతున్నామని మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అన్నారు. ప్రజలకు ఇబ్బంది కలుగని రీతిలో వాటిని నిర్మిస్తామని హామీ ఇచ్చారు. కాలనీ మధ్యలో నుంచి డ్రైనేజ్ నిర్మాణానికి ఒప్పుకోమని వీడియా కాలనీ ప్రజలు తేల్చి చెప్పిన నేపథ్యంలో.. ఎస్ఎన్‌డీపీ అధికారులు, కాలనీ వాసులతో కలిసి కార్పొరేటర్ బుధవారం కాలనీలో పర్యటించారు. గురునాథం చెరువు నుంచి పటేల్‌చెరువు వరకు చేపడుతున్న వరదనీటి కాలువ పనులపై సమీక్షించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ.. ప్రజల వినతి మేరకు వరద నీటి కాలువ అలైన్మెంట్ మార్చేందుకు అధికారులతో సంప్రదించి ఎమ్మెల్యే తోడ్పాటుతో సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు .ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పనులను చేపడతామని శ్రీకాంత్ పేర్కొన్నారు కార్యక్రమంలో ఉమాకిషన్ ,సుప్రజ, రమేశ్, రవీందర్ రెడ్డి, జగన్, ఎంపీ రావు, సాల్మన్ పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి శాంతియుతంగా జరుపుకోవాలి



శాంతి సమావేశానికి హాజరైన ఉత్సవ కమిటీ సభ్యులు

బాలానగర్ : ఈనెల 12వ తేదీన నిర్వహించే హనుమాన్ జయంతి శోభాయాత్ర ప్రశాంతంగా జరుపుకోవాలని హనుమంతరావు సూచించారు. బుధవారం బాలానగర్ పీస్ ప్రాంగణంలో సీఐ నరసింహారాజు ఉత్సవ కమిటీ సభ్యులతో నిర్వహించిన శాంతి సమావేశానికి ఆయన హాజరయ్యారు. శోభాయాత్ర ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని సూచించారు. వేడుకలను అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకోవడానికి ఉత్సవ కమిటీలు పాటుపడాలన్నారు. పరిమితికి మించి శబ్ధంతో కూడిన సౌండ్ బాక్సులు వాడరాదని స్పష్టం చేశారు. డీజే లకు అనుమతి ఇవ్వడం లేదని పేర్కొన్నారు. ఉత్సవ కమిటీలు, ప్రజలు పోలీసులకు సహకరించి జయంతి వేడుకలను ఘనంగా జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. హనుమజ్జయంతి ర్యాలీలు నిర్వహించదలచినవారు సంబంధిత పోలీస్ స్టేషన్లో తెలియచేయడం వలన కావలసిన బందోబస్తు ఏర్పాటు చేయడానికి అవకాశం ఉంటుందని సూచించారు. కార్యక్రమంలో డీఐ నాగిరెడ్డి ఎస్సైలు రామ్ నారాయణ, సరిత రెడ్డి, సరళ, వినోద్ పాల్గొన్నారు.



## చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

బాలానగర్, ఏప్రిల్ 9 : బాలానగర్ రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి, బాలానగర్ సీఐ నరసింహారాజు అన్నారు. బుధవారం ప్రధాన రహదారి బీహెచ్ఈఎల్ ఆర్ అండ్ బీ సమీపంలో ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రాన్ని వారు ప్రారంభించారు. బాలానగర్ రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో సోమిరెడ్డి, వీరేందర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, కిశోర్ కుమార్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి, నర్సిరెడ్డి, శ్రీధర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, దామోదర్ రెడ్డి, కృష్ణారెడ్డి, రవీందర్ రెడ్డి, సభాపతి రెడ్డి, మల్లారెడ్డి పాల్గొన్నారు.



కేపీహెచ్‌బీ కాలనీ, ఏప్రిల్ 9: దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు దోహదం చేస్తాయని జనసేన ఇన్‌చార్జి ముమ్మారెడ్డి ప్రేమ్‌కుమార్ అన్నారు. బుధవారం కేపీహెచ్‌బీ కాలనీ 3వ ఫేజ్ రమ్య గ్రౌండ్ వద్ద జనసైనికుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రేమ్‌కుమార్, కాపు సంఘం అధ్యక్షుడు భరత్ కుమార్, తోట రమేశ్, అట్లూరి దీపక్ ప్రారంభించారు. ఐదేండ్లుగా చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో కొల్లా శంకర్, నాగేంద్ర, మహేశ్, ప్రసాద్, భరత్, రాము, సుబ్బు, వాసు, స్వామి, దొరబాబు, శిరీష, అనిత పాల్గొన్నారు .

## విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్టుకొమ్మలను తొలగించాలి



అల్లాపూర్ : శ్రీ వివేకానంద నగర్‌లో విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించాలని కార్పొరేటర్ సబిహ బేగం విద్యుత్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. బుధవారం వివేకానంద నగర్ ప్రధాన రోడ్డు లో విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్లకొమ్మలను విద్యుత్‌శాఖ సిబ్బంది తొలగించారు. కార్యక్రమంలో వివేకానంద సంక్షేమ సంఘం అధ్యక్షుడు బొల్లు శ్రీనివాసరావు, రుణంకి జగన్నాథం, తుంగం శ్రీనివాస్, రోశయ్య పాల్గొన్నారు.

## దశలవారీగా అభివృద్ధి పనులు చేపడుతాం



భూగర్భ డ్రైనేజీ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మల్లాపూర్, ఏప్రిల్ 9: ఉప్పల్ నియోజకవర్గంలోని ప్రతి డివిజన్లో దశలవారీగా అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. అభివృద్ధి పనుల్లో భాగంగా ఆయన బుధవారం మీర్పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్‌లోని హెచ్‌బీ కాలనీ ఫేజ్–1 ఓం శాంతి బిల్డింగ్ వద్ద రూ.2 లక్షలతో భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను స్థానిక కార్పొరేటర్ ప్రభుదాస్ మాజీ కార్పొరేటర్ జి. శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి విషయంలో అవసరమైన సహకారం అందిస్తూ ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, నియోజకవర్గ అభివృద్ధికి పూర్తి స్థాయిలో కృషి చేస్తానన్నారు.అనంతరం కాలనీవాసుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్పొరేటర్ ప్రభుదాస్ మాట్లాడుతూ సమస్యల పరిష్కార దిశగా కృషి చేస్తామని,డివిజన్ అభివృద్ధి విషయంలో సహకారం అందిస్తున్న ఎమ్మెల్యే, డివిజన్ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ వేణుగోపాల్, ఏఈ లింగారావు, కాలనీ అధ్యక్షులు శివరాం ప్రసాద్, ప్రతాప్ రెడ్డి, శివప్రసాద్, ఎన్ఎన్ చారి, హరికృష్ణ, కాళిదాస్, దేవేందర్ కుమార్, బాలయ్య గౌడ్, చారి, మల్లేశ్‌గౌడ్, పూస రమేశ్, బీఆర్ఎస్ నాయకులు జంపాల్ రెడ్డి, నిసార్ అహ్మద్ గోరి, నవీన్, కాలనీ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# సత్ప్రవర్తనతో ఉండాలి



బాలానగర్, ఏప్రిల్ 9 : రౌడీ షీటర్లు సత్ప్రవర్తన కలిగి ఉండాలని బాలానగర్ సీఐ నరసింహారాజు సూచించారు. బుధవారం బాలానగర్ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో రౌడీ షీటర్లకు అవగాహన కల్పించారు. సీఐ మాట్లాడుతూ రౌడీషీటర్లుగా నమోదైన వారిపై నిరంతర నిఘా ఉంటుందన్నారు. కదలికలపై గమనిస్తున్నటు తెలిపారు. రౌడీ షీటర్లు శాంతి పద్ధతులకు ఎలాంటి విఘాతం కలిగించకుండా ఉండాలని లేనిపక్షంలో వారిపై పిడీ కేసులు నమోదు చేసి జైలుకు తరలించడం జరుగుతుందని హెచ్చరించారు. రౌడీ షీటర్లు జనజీవన స్రవంతిలో కలసి హుందాగా జీవించేందుకు ముందుకు రావాలని ఆకాంక్షించారు. తొందరపాటుతనంతో చేసిన నేరాలకు శిక్షలు అనుభవించిన రౌడీలు ఇకనైనా సమాజంలో గౌరవప్రదంగా జీవించాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్సైలు రామ్ నారాయణ, సరిత రెడ్డి, వినోద్ సిబ్బంది పాల్గొన్నారు.


**IN THE COURT OF THE HON'BL III ADDL SENIOR CIVIL JUDGE R.R.DISTRICT, AT: L.B.NAGAR**
**IA NO. 209 OF 2022 IN O.S .NO. 700 OF 2020**

BETWEEN
Mohammed Ali Akbar ....Petitioners/Plaintiff
AND
Sabbani Komaraiah(Died) Rep.by his Lrs Sabbani Koteshwar Rao and two others ...Respondents/Proposed Defendants no. 2 to 4
To
G. Saritha W/o G. Maheshwar, Age:46 yrs, Occ: House wife, R/o.H.No.1-2- 42, prashanth Nagar, Kukatpally, R.R.Dist-500072 ..Respondent/Proposed Defendant no.4

Whereas the above named the Petitioner/plaintiff has filed above IA No. 209 of 2022 in OS.No. 700 of 2020 before Hon'ble III Addl.Senior civil Judge, R.R.Dist at .L.B Nagar petition for to set aside the abatement order dt. 9-01- 2022 in the above suit. The Hon'ble court was pleased to direct to take out notice through paper publication hence take notice in above case and case is posted on 28.04.2025. Kindly appear in person or through your counsel on the said date at 10.30 am.

// By order of court. //
**P.NARSIMHA REDDY, M.VIDYA SAGAR RAO**
Advocates
Flat No. 501, Vaishnavi Emerald Apartment, Telecom Colony, Saroor Nagar, Hyderabad-50003. Ph: 9640528581



**IN THE COURT OF THE HON'BL III ADDL SENIOR CIVIL JUDGE R.R.DISTRICT, AT: L.B.NAGAR**
**IA NO. 207 OF 2022 IN O.S .NO. 700 OF 2020**

**BETWEEN:**
Mohammed Ali Akbar ...Petitioners/Plaintiff
AND
Sabbani Komaraiah(Died) Rep.by his Lrs Sabbani Koteshwar Rao and two others ...Respondents/Proposed Defendants no. 2 to 4
To
G. Saritha W/o G. Maheshwar,Age:46 yrs, Occ: House wife, R/o.H.No.1-2-42, prashanth Nagar, Kukatpally, R.R.Dist-500072 ..Respondent/Proposed Defendant no.4

Whereas the above named the Petitioner/plaintiff has filed above IA No. 207 of 2022 in OS.No. 700 of 2020 before Hon'ble III Addl.Senior civil Judge, R.R.Dist at .L.B Nagar for Condone the delay in filling Lr.Petition in the above suit. The Hon'ble court was pleased to direct to take out notice through paper publication hence take notice in above case and case is posted on 28.04.2025. Kindly appear in person or through your counsel on the said date at 10.30 am.

// By order of court. //
**P.NARSIMHA REDDY, M.VIDYA SAGAR RAO**
Advocates
Flat No. 501, Vaishnavi Emerald Apartment, Telecom Colony, Saroor Nagar, Hyderabad-50003. Ph: 9640528581



**IN THE COURT OF THE HON'BL III ADDL SENIOR CIVIL JUDGE R.R.DISTRICT, AT: L.B.NAGAR**
**IA NO. 208 OF 2022 IN O.S .NO. 700 OF 2020**

BETWEEN:
Mohammed Ali Akbar ...Petitioners/Plaintiff
AND
Sabbani Komaraiah(Died) Rep.by his Lrs Sabbani Koteshwar Rao and two others ...Respondents/Proposed Defendants no. 2 to 4
To
G. Saritha W/o G. Maheshwar,Age:46 yrs, Occ: House wife, R/o.H.No.1-2-42, prashanth Nagar, Kukatpally, R.R.Dist-500072 ..Respondent/Proposed Defendant no.4

Whereas the above named the Petitioner/plaintiff has filed above IA No. 208 of 2022 in OS.No. 700 of 2020 before Hon'ble III Addl.Senior civil Judge, R.R. Dist at .L.B Nagar petition for to bring the Legal heirs of late Sabbani Komaraiah in the above suit. The Hon'ble court was pleased to direct to take out notice through paper publication hence take notice in above case and case is posted on 28.04.2025. Kindly appear in person or through your counsel on the said date at 10.30 am

// By order of court. //
**P.NARSIMHA REDDY, M.VIDYA SAGAR RAO**
Advocates
Flat No. 501, Vaishnavi Emerald Apartment, Telecom Colony, Saroor Nagar, Hyderabad-50003. Ph: 9640528581